ప్రకాశం జిల్లా తేది: 22.01.2025

వృద్ధ మహిళలకు మత్తుమందు ఇచ్చి వరుస దొంగతనాలు చేసున్న కిలాడీ లేడిని అరెస్టు చేసిన ప్రకాశం పోలీసులు

కేసును చాకచక్యంగా ఛేదించి గోల్డ్ రికవరీ చేయుటలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A R దామోదర్ IPS గారు

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A.R. దామోదర్ IPS గారి స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు DSP, R. శ్రీనివాసరావు, సింగరాయకొండ CI Ch హజరత్తయ్య గారి ఆధ్వర్యంలో టంగుటూరు SI V. నాగ మల్లేశ్వరరావు గారు వృద్ధ మహిళలకు మత్తుమందు ఇచ్చి దొంగతనాలకు పాల్పడుతున్న మరియు ఆభరణాల షాప్ ల్లో బంగారం కొనడానికి అని వెళ్ళి దొంగతనాలు చేస్తున్న మహిళ ను అరెస్టు చేసి ఆమె వద్ద నుండి బంగారం మరియు ఆమె వాడిన టాబ్లెట్లు స్వాదీనం చేసుకోవడం జరిగినది.

Cr.No: 07/2025 u/s 328, 380, 448 IPC ఆఫ్ టంగుటూరు పోలీస్ స్టేషన్

నేరము జరిగిన తేది,సమయము, ప్రదేశం: తేది 01.04.2024, 16.30 గంటలకు, వాణి నగర్, టంగుటూరు గ్రామం.

అరెస్టు కాబడిన ముద్దాయి పేరు:- గంటా ఎలిశామ్మ @ నందం సుజాత @ గంధం సుజాత w/o చిన్న అంజయ్య, వయసు 39 సంవత్సరాలు, కులం SC మాల , దేవరంపాడు గ్రామం, ఒంగోలు మండలం R/o బాలాజీ నగర్ ఒంగోలు.

అరెస్ట్ చేసిన తేదీ:తేది: 22.01.2025 న ఉదయం 11.00 బాలాజీ నగర్, ఒంగోలు.

స్వాదీనం చేసుకున్న సొత్తు: సుమారు Rs 35,00,000/- విలువ గల 460 గ్రాముల బంగారు ఆభరణాలు. మత్తు టాబ్లెట్లు

నేరం జరిగిన తీరు: ముద్దాయి గతంలో విజయవాడలో ఒక చోరీ కేసులో అరెస్టు అయ్యి జైలుకి వెళ్ళి వచ్చినట్టు, ఆమె టీవి లో వస్తున్న ఒక టీవీ సీరియల్ చూసి నిద్రమాత్రలు ఇచ్చి సులువుగా దొంగతనాలు చేయవచ్చని నిర్ణయించుకొని, ఆమె ఆరోగ్యం బాగాలేక మానసిక డాక్టర్ ని కలిసి చికిత్స తీసుకుని, నిద్ర పట్టడానికి నిద్ర మాత్రలు ప్రిస్క్రిప్షన్ తీసుకొని, సదరు ప్రిస్క్రిప్షన్ ద్వారా మత్తు టాబ్లెట్లు తీసుకొని, పెళ్లిళ్లకు, కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు ఒంటరి వృద్ధ మహిళలని టార్గెట్ చేసి, వారికి మాయమాటలు చెప్పి, వారితో తెలిసినా మహిళగా మెలిగి, వారికి నమ్మకం వచ్చేలా ఒకటి రెండు రోజులు వారి ఇంటికి వెళ్ళి, వారికి నిద్ర టాబ్లెట్లు ఎక్కువ మోతాదులో కూల్ డ్రింక్స్ లో కలిపి వారికి ఇచ్చి వారు నిద్రపోయ్యాక వారి వంటి మీద ఉన్న బంగారు వస్తువులు దొంగతనం చేసుకొని పోతుంది. బంగారు షాప్ లలో బంగారం కొనడానికి అని వెళ్ళి దొంగతనాలు చేస్తుంది. ఈ క్రమంలో ముద్దాయి టంగుటూరు, కొత్తపట్నం, ఒంగోలు తాలూకా, ఒంగోలు 1 టౌన్, ఒంగోలు 2 టౌన్, N.G.పాడు, కందుకూరు పట్టన పోలీస్ స్టేషన్ ల పరిధిలో మత్తు ఇచ్చి 9 దొంగతనాలు, బంగారు షాప్ లలో 2 దొంగతనాలు చేసినది. ఈ కేసుల్లో ఇద్దరు వృద్ధ మహిళలు మరణించారు.

**కేసు ఛేదించిన విధానం:**ఇటువంటి కేసులను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ గారు నేరాలు జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించి, తన స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు DSP, R. శ్రీనివాసరావు, సింగరాయకొండ CI Ch హజరత్తయ్య ఆధ్వర్యంలో టంగుటూరు SI V. నాగ మల్లేశ్వరరావు, సింగరాయకొండ SI, B. మహేంద్రలతో నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తు చేయించి, ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గాలించగా, టంగుటూరు ఎస్సై తేదీ 22.01.2025 న, ఉదయం 11.00 గంటలకు బాలాజీ నగర్, ఒంగోలు ముద్దాయిని అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి Rs 35,00,000/- విలువ గల 460 గ్రాముల బంగారు ఆభరణాలు, నేరానికి వాడిన మత్తు ట్యాబ్లెట్లలను తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాదీనం చేసుకున్నారు. సదరు బంగారంలో కొంత ఒంగోలు, పొదిలి, ఇంకొల్లు, అద్దంకి లలో తాకట్టు పెట్టి ఉన్నది.

**అభినందనలు:** ఈ కేసులో నిందితులను పట్టుకోనుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు DSP, R. శ్రీనివాసరావు గారిని, సింగరాయకొండ CI Ch హజరత్తయ్య గారిని, టంగుటూరు SI V. నాగ మల్లేశ్వరరావు, సింగరాయకొండ SI, B. మహేంద్ర, ASI 1703, SK మహబూబ్ బాష, HC 865, G రమేశ్ బాబు, HC 1292, D తిరుపతి స్వామి, HC 1167, S. వెంకటరావు, HC 589, D శ్రీనివాసరావు, PC 1245, Sk ఖాదర్ వలి, PC 3805 N నాగార్జున, WPC 232, P శివ కుమారి, WHG 898 B ప్రసన్న కుమారి లను జిల్లా ఎస్పీ శ్రీ A.R. దామోదర్ IPS గారు ప్రత్యేకంగా అభినందించినారు.







